# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 01.06.2025 | 24 క్యారెట్లు 90,215.00 | కిలో వెండి 1,07,787.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:212

www.vishalabharati.com




## స్థిరాస్తి పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్

- నగరానికి కొనుగోలుదారుల ప్రాధాన్యత
- ముత్యాల నగరంలో స్థిరనివాసానికి 81శాతం మంది ఆసక్తి
- నైట్ ఫ్రాంక్ ఇండియా అధ్యయనంలో వెల్లడి

..మిగతా 3 లో

## ఆపరేషన్ సిందూర్ పరాక్రమానికి చిహ్నం

- తుపాకీ గుళ్లకు ఫిరంగి గుళ్లతో బదులు
- దేశభద్రతకు కవచంగా నారీశక్తి
- మహిళల సామర్థ్యాన్ని ఇప్పుడు ప్రపంచమంతా చూస్తోందన్నారు
- సవాల్ ఎంత పెద్దదైనా భారత మహిళలు విజయం సాధిస్తారు
- మరోసారి సెల్యూట్ చేస్తున్నా: ప్రధాని నరేంద్రమోదీ



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పరాక్రమానికి చిహ్నంగా నిలిచినట్లు ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తుపాకీ గుళ్లకు ఫిరంగి గుళ్లతో బదులు ఇవ్వనున్నట్లు పాకిస్థాన్‌కు హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ దేశచరిత్రలోనే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టిన అతిపెద్ద, విజయవంతమైన ఆపరేషన్

..మిగతా 2 లో

## సైన్యానికి నష్టం నిజమే

- పాక్ తో యుద్ధంలో ఫైటర్ జెట్లను కోల్పోయాం
- ఎన్నన్నది కాదు.. ఎందుకు కూలిపోయాయో అదే ప్రశ్న
- ఓ ఇంటర్వ్యూలో సీడీఎస్ జనరల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు

2 లో



## తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి

కేసీఆర్‌కు ఒక కన్ను బీఆర్ఎస్.. రెండో కన్ను జాగృతి

- ఆచార్య జయశంకర్, కేసీఆర్ స్ఫూర్తితో సంస్థ ఏర్పడింది
- తెలంగాణ సాధించిన వ్యక్తిపై ఈగ వాలినా ఊరుకోం..
- ఆయనకు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు ఇచ్చినట్లే
- కమిషన్ నోటీసులకు నిరసనగా జూన్ 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- అవతరణ దినోత్సవం రోజైనా సీఎం రేవంత్ రెడ్డి జై తెలంగాణ అనాలి
- జాగృతి సంస్థ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ కవిత డిమాండ్

*తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పని చేసిందని, కేసీఆర్‌కు ఒక కన్ను బీఆర్ఎస్ అయితే రెండో కన్ను జాగృతి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఓర్వలేని కొంత మంది చాలా మాట్లాడుతున్నారని, అందుకే ఈ ప్రకటన చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తన నివాసం సమీపంలో తెలంగాణ జాగృతి సంస్థకు సంబంధించిన నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారని, రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.*

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పని చేస్తామని, కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోమని, కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే అని మండిపడ్డారు.కవిత దంపతులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. 18 ఏళ్లుగా తెలంగాణ ప్రజల సంబరం, దు:ఖంలో జాగృతి కలిసి నడిచిందని, ఇకముందు పెద్దఎత్తున విస్తరించుకొని ముందుకెళ్తామని కవిత తెలిపారు. కేసీఆర్కు కాళేశ్వరం కమిషన్ నోటీసులకు నిరసనగా ఈ జూన్ 4వ తేదీన ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తామని అన్నారు. కేసీఆర్ ఏం చేశారో అందరికీ తెలుసు కోటి ఎకరాలను మాగాణం చేసినందుకు, ప్రజలకు మేలు చేసినందుకు కేసీఆర్ నోటీసులు ఇచ్చారా? అని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషనా? కాంగ్రెస్ కమిషనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాధర్నాలో కుట్ర మొత్తం వివరిస్తామని గుత్తేదార్లకు ఎలా వంత పడుతున్నారో, ఎందుకు

..మిగతా 2 లో

## మిస్ వరల్డ్ 2025 విజేతగా థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత

- హైదరాబాద్ వేదికగా సాగిన 72వ మిస్ వరల్డ్ పోటీలు
- మిస్ వరల్డ్‌గా ఎంపికైన సుచాతకు రూ.8.5 కోట్ల ప్రైజ్ మనీ
- థాయ్‌లాండ్‌లోని పుకెట్‌లో జన్మించిన సుచాత
- థాయిలాండ్‌లో సంబరాలు అంబరాన్నంటాయి
- పోటీల్లో మొత్తం 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు పాల్గొన్నారు




విశాలభారతి, స్టేట్ బ్యూరో:

హైదరాబాద్ వేదికగా సాగిన 72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకున్నారు. మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా 72వ ప్రపంచ సుందరికి కిరీటాన్ని సుచాతా చువాంగ్‌కు ధరింపజేశారు. 3వ రన్నర్ అప్ గా మిస్ మార్టినిక్, 2వ రన్నర్ అప్‌గా మిస్ పోలెండ్, 1వ రన్నర్ అప్‌గా ఇథియోపియా నిలిచారు. మిస్ వరల్డ్‌గా ఎంపికైన సుచాతకు రూ.8.5 కోట్ల ప్రైజ్ మనీ దక్కనుంది. థాయ్‌లాండ్‌లోని పుకెట్ లో జన్మించారు సుచాత. ఈ పోటీల్లో మొత్తం 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్ లు పాల్గొన్నారు. సుచాతకు ప్రపంచ సుందరి

..మిగతా 2 లో



## మళ్లీ కొవిడ్ లొల్లి

- దేశంలో 3000 దాటిన కొవిడ్ కేసుల సంఖ్య
- ఏడుగురు మృతి.. క్రమంగా పెరుగుతున్న కేసులు
- కరోనా కొత్త వేరియంట్లపై భయాందోళనలు అవసరం లేదన్న వైద్యులు

..మిగతా 2 లో




## సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించడమే లక్ష్యంగా మిస్ వరల్డ్ 2025 పోటీలు

- మిస్ వరల్డ్ పోటీలు రాష్టంలో నిర్వహించడం గొప్ప విషయం.
- తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చెప్పగలిగాం
- సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

..మిగతా 2 లో




## తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం

- అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధే మా అభిమతం
- ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మా విధానం
- తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

..మిగతా 2 లో

## రాష్ట్రంలో అత్యాధునిక గోశాలలు

- ప్రణాళికలు సిద్ధం చేయండి
- సీఎం రేవంత్ ఆదేశం
- కమిటీ నియమించాలని అధికారులకు సూచనలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో అత్యాధునిక గోశాలల ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇందుకోసం కమిటీని నియమించాలని సీఎం సూచించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించిన డిజైన్లను నాలుగైదు రోజుల్లో ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్లో వివిధ శాఖల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. గోశాలల ఏర్పాటుపై కమిటీ అధ్యయనం చేసి

..మిగతా 2 లో

## సంక్షోభాల్లో దేశాన్ని ఐక్యంగా ఉంచిన ఘనత రాజ్యాంగానిదే

- దేశం సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా భారత రాజ్యాంగం అవసరం ఉంది
- సీజేఐ జస్టిస్ గవాయ్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సంక్షోభాల సమయంలో దేశాన్ని ఐక్యంగా ఉంచిన ఘనత రాజ్యాంగానిదే అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. దేశం సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా భారత రాజ్యాంగం దృఢంగా ఉందన్నారు. దేశాన్ని ఐక్యంగా ఉండేలా రాజ్యాంగం చూస్తుందని తెలిపారు. అలహాబాద్ హైకోర్టులో అడ్వకేట్ ఛాంబర్లు, బహుళ స్థాయి పార్కింగ్ ప్రారంభోత్సవం సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఈ వ్యాఖ్యలు

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
01.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
2
vishalabharathi Telugu Daily
GENERAL NEWS

# రాష్ట్రంలో అత్యాధునిక గోశాలలలు

తరవాయి భాగం:గడువులోగా పూర్తిస్థాయి ప్రణాళిక రూపొందించాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తొలి విడతలో పశు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, దేవాలయాల భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. గోవులను ఇరుకుగా బంధించినట్లుగా ఉండకూడదని స్వేచ్ఛగా తిరిగేలా అత్యాధునిక సదుపాయాలతో నిర్మించాలని స్పష్టం చేశారు. కనీసం 50 ఎకరాల్లో నిర్మించేందుకు వీలుగా స్థలాలను గుర్తించాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. గోశాలల నిర్వహణలో ధార్మిక సంస్థలను భాగస్వామ్యం చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి డిజైన్లను ఆయన పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. వివిధ శాఖల అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, సవ్యసాచి ఘోష్, సర్ఫరాజ్ అహ్మద్, బి.గోపి, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల గొంతుకగా
# తెలంగాణ జాగృతి

తరువాయి భాగం



కాళేశ్వరం పక్కకు పెట్టారో? చెబుతామని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కనీసం జై తెలంగాణ అని కూడా అనరని, రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా సీఎం జై తెలంగాణ అనాలని డిమాండ్ చేశారు.జై తెలంగాణ అనని, అమరవీరులకు నివాళులు అర్పించని వ్యక్తికి ముఖ్యమంత్రిగా ఉండే అర్హత లేదని కవిత ఘాటుగా విమర్శించారు. పీవీ, కాళోజీ, బాపూజీ, శ్రీకాంతాచారి లాంటి వారి పేర్లు యువ వికాసానికి పెట్టాలని అన్నారు. చంద్రబాబు బనకచర్ల ద్వారా 200 టీఎంసీల నీటిని తీసుకెళ్తామని అంటుంటే తెలంగాణ సీఎం నోరు విప్పడం లేదని, ఎందుకు పక్క రాష్ట్ర ప్రయోజనాల కోసం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని కవిత ప్రశ్నించారు.గోదావరి కావేరీ లింక్ పేరిట నదీ జలాలు శాశ్వతంగా తెలంగాణకు దూరం కాబోతున్నాయని జూన్ 2వ తేదీన ఈ విషయంలో సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలని, అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలని కోరారు. బీసీ బిల్లు పెట్టడంలో జాగృతి, యూపీఎఫ్ పాత్ర ఉందన్న కవిత, బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రానికి సెగ తగిలేలా రైల్ రోకో లాంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మహిళలకు రూ. 2500, ఆడపిల్లల స్కూటీల కోసం పోరాడి సాధిస్తామని అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా, 8 మంది బీజేపీ ఎంపీలు ఒక్క మాట కూడా మాట్లాడడం లేదని కవిత ఆక్షేపించారు. బంజారాహిల్స్ జాగృతి కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి ఫ్లెక్సీని పెట్టారు. కొత్త కార్యాలయంలోకి వెళ్లగానే కనిపించేలా బీఆర్ అంబేద్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలతో పాటు అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేశారు.

## మిస్ వరల్డ్ 2025 విజేతగా
# థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత




తరువాయి భాగం

కిరీటం దక్కడంతో సొంత దేశం థాయిలాండ్‌లో సంబరాలు అంబరాన్నంటాయి. 16 ఏళ్ల వయస్సులోనే క్యాన్సర్
'ఓపల్ ఫర్ హర్' అనే నినాదంతో మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్నారు సుచాత. ఈ నినాదం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపాలన్నదే తన లక్ష్యమని ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె చెప్పుకొచ్చారు. 16 ఏళ్ల వయస్సులోనే క్యాన్సర్ ముప్పు నుంచి బయటపడిన ఆమె, థాయ్‌లాండ్‌లో రొమ్ము క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. క్యాన్సర్ బాధితులకు అండగా ఉండేందుకు నిధుల సేకరించడంతోపాటు, కొన్ని సంస్థలతో కలిసి పని చేస్తున్నారు. ప్రభావితం చూపే లక్ష్యంతో యువత ముందడుగు వేయాలని ఆమె కోరారు. ప్రపంచ సుందరి పోటీల నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్
అంతకుముందు మిస్ వరల్డ్ 2025 పోటీల్లో టాప్ 8 నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్ అయ్యారు. టాప్ 8మందిలో మార్టినిక్, బ్రెజిల్, ఇథియోపియా, నమీబియా, పోలెండ్, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ దేశాల సుందరీమణులు నిలిచారు. ఖండాల వారీగా టాప్ ఇద్దరి నుంచి ఒక్కరిని ఎంపిక చేశారు. నువ్వు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తావు అని అడిగిన ప్రశ్నకు 45 సెకన్లలో మెరుగైన సమాధానం ఇచ్చిన వారికి నిర్వాహకులు అవకాశం ఇచ్చారు.

## ఆపరేషన్ సిందూర్
# పరాక్రమానికి చిహ్నం

తరువాయి భాగం

అని అన్నారు.మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ, సైన్యం మొదటిసారి మహిళలకోసం రక్షణ ద్వారాలు తెరిచిందని తెలిపారు. నారీశక్తి దేశభద్రతకు కవచంగా మారిందని ప్రశంసించారు. దేశరక్షణలో మహిళల సామర్థ్యాన్ని ఇప్పుడు ప్రపంచమంతా చూస్తోందన్నారు. ఇందుకోసం గత పదేళ్లలో తమప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని ప్రధాని మోదీ తెలిపారు. దేశ రక్షణలో మహిళల సామర్థ్యాన్ని ప్రపంచమంతా చూస్తోంది. ఇందుకోసం గత పదేళ్ల ప్రభుత్వం ఎన్నోచర్యలు తీసుకుంది. పాఠశాలల నుంచి యుద్ధభూమి వరకు దేశం తమ బిడ్డల ధైర్యసాహసాలపై పూర్తి నమ్మకంతో ఉంది. త్రివిధదళాల్లో మహిళలు కీలక బాధ్యతలు చేపడుతున్నారు. ఫైటర్ జెట్లు మొదలుకొని ఐఎన్ఎస్ విక్రాంత్ వరకు మహిళా అధికారులు సత్తా చాటుతున్నారు "నౌకాదళానికి చెందిన ఇద్దరు మహిళలు 250 రోజుల సముద్ర యాత్రను పూర్తిచేశారు. సవాల్ ఎంత పెద్దదైనా భారత మహిళలు విజయం సాధిస్తారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కానీ సీమాంతర ఉగ్రవాదం కానీ నేడు భారత మహిళలు దేశభద్రతకు కవచంగా మారారు. దేవీ అహల్య పవిత్రభూమి నుంచి దేశంలోని నారీశక్తికి మరోసారి సెల్యూట్ చేస్తున్నాను" అని మోదీ తెలిపారు. భోపాల్‌లో నిర్వహించిన మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండౌర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు.

# మళ్లీ కొవిడ్ లొల్లి

- దేశంలో 3000 దాటిన కొవిడ్ కేసుల సంఖ్య
- ఏడుగురు మృతి.. క్రమంగా పెరుగుతున్న కేసులు
- కరోనా కొత్త వేరియంట్లపై భయాందోళనలు అవసరం లేదని వైద్యుల వెల్లడి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

దేశంలో కరోనా మహమ్మారి మరోసారి చాపకింద నీరులా క్రమంగా విస్తరిస్తోంది. వారం వ్యవధిలో ఒక్కసారిగా వైరస్ కేసుల్లో భారీ పెరుగుదల కనిపిస్తోంది. తాజా లెక్కల ప్రకారం కొవిడ్ కేసుల సంఖ్య 3,395కు చేరింది. అత్యధికంగా కేరళలో 1336 కేసులు నమోదయ్యాయి. 467 కేసులతో మహారాష్ట్ర తర్వాత స్తానంలో నిలిచింది. గడిచిన 24 గంటల్లో ఏడుగురు మరణించినట్లు కేంద్రం ప్రకటించింది.కేంద్ర ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం వైరస్ కేసుల సంఖ్య 3,395కు చేరింది. అత్యధికంగా కేరళలో 13 వందలకుపైగా కేసులు నమోదు కాగా, 460పైగా కేసులతో మహారాష్ట్ర తర్వాత స్థానంలో ఉంది. మహారాష్ట్రలో ఇద్దరు, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, పంజాబ్, తమిళనాడులో ఒక్కొక్కరు చనిపోయారు. ఈ ఏడాది ఇప్పటివరకు కొవిడ్ బారినపడి 26మంది మృతి చెందారు. గతవారంలో 5 రెట్ల వేగంతో కొవిడ్ కేసులు పెరిగినట్టు అధికారులు చెప్పారు. వైరస్ వ్యాప్తితోపాటు మరణాలు సంభవిస్తున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. వైరస్ వ్యాప్తి దృష్ట్యా కర్ణాటక ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దగ్గు, జలుబు, జ్వరం లక్షణాలు కలిగిన పిల్లలను పాఠశాలకు పంపించవద్దని తల్లిదండ్రులకు సూచించింది. కరోనా పరిస్థితిని ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాధవ్ తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. కరోనా కొత్త వేరియంట్లపై ప్రజలకు భయాందోళనలు అవసరం లేదని ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర మంత్రి సూచించారు. కరోనా వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. జ్వరం, దగ్గు, జలుబు, గొంతు నొప్పి లక్షణాలు కనిపిస్తే ఇంట్లో విడిగా ఉండాలని, వైద్యుల సలహాలు, సూచనలు అనుసరించి మందులు వాడాలని చెబుతున్నారు. రుచి, వాసనలను కోల్పోవడం లేదా వాటిని గుర్తించే సామర్థ్యం తగ్గడం, చలి, కండరాల నొప్పులు, ఆకలి మందగించడం ఈ లక్షణాలు ఉన్నవారు కూడా కరోనా టెస్టు చేయించుకోవడం మంచిది. ప్రయాణాల్లోనూ, జనసమూహాల్లో ఉన్నప్పుడు తప్పనిసరిగా మాస్కులు వాడాలని సూచించారు. కొవిడ్ కేసుల ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చినవారు అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే నిర్ధరణ పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు

## సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించడమే
# లక్ష్యంగా మిస్ వరల్డ్ 2025 పోటీలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ పర్యాటక ప్రమోషన్ , సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించడమే లక్ష్యంగా హైదరాబాద్ వేదికగా నిర్వహించిన మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతం కావడంపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవ, దిశానిర్దేశంతో అత్యంత ప్రతిష్టాత్మకమైన మిస్ వరల్డ్ వేడుకలను తెలంగాణలో ఘనంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అపూర్వ విజయంగా నిలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మిస్ వరల్డ్ సంస్థ, పాల్గొన్న పోటీదారులు, అధికారులు, అవిశ్రాంతంగా శ్రమించిన బృందాలు, విభాగాలు సహాయకుల అసమానమైన అంకితభావం, సమన్వయంతో కృషి చేసిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అన్ని ప్రభుత్వ విభాగాలు సమగ్ర కార్యాచరణ, సమన్వయంతో నిర్విరామంగా కృషి చేయడం వల్లే ఈ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయిందని చెప్పారు. మీ అందరి సహకారంతో తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చెప్పగలిగామని పేర్కొన్నారు. సాంస్కృతిక వినిమయాన్ని ప్రోత్సహించే, తెలంగాణను ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలిపే అంతర్జాతీయ కార్యక్రమాలను నిర్వహించేందుకు తెలంగాణ సదా సమాయత్తంగా ఉంటుందని మంత్రి పునరుద్ఘాటించారు. ఇదే అంకిత భావంతో తెలంగాణ పర్యాటకాన్ని మరింత ప్రమోట్ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. 2025 మిస్ వరల్డ్ విజేతకు మంత్రి జూపల్లి శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్షోభాల్లో దేశాన్ని ఐక్యంగా ఉంచిన ఘనత రాజ్యాంగానిదే

తరువాయి భాగం

చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్ పాల్గొన్నారు.రాజ్యాంగాన్ని రూపొందించినప్పుడు, దాని తుది ముసాయిదాను సభముందు సమర్పించినప్పుడు రాజ్యాంగం సమాఖ్య అని కొందరు అన్నారు. ఇంకొందరు ఏకీకృతమని చెప్పేవారు. కానీ బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ రాజ్యాంగం పూర్తిగా సమాఖ్య లేదా ఏకీకృతం కాదని సమాధానం ఇచ్చారు. కానీ నేను మీకు ఒక విషయం చెప్పగలను. రాజ్యాంగం యుద్ధ సమయాల్లో భారతదేశాన్ని ఐక్యంగా, బలంగా ఉంచింది. మన దేశంపై దాడి జరిగినప్పుడల్లా రాజ్యాంగం విజయం సాధించింది"రాజ్యాంగం వల్లే దేశంలో అభివృద్ధి' రాజ్యాంగం కారణంగా స్వాతంత్ర్యం తర్వాత భారత్ అభివృద్ధి మార్గంలో పయనిస్తోందని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు. భారత్ పొరుగు దేశాల పరిస్థితి ఎలా ఉందో నేడు మనం చూస్తున్నామన్నారు.

## తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం
# మనందరికీ గర్వకారణం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

దిగ్గజ కార్పొరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు PDSL కి ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. PDSL తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు.

మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీలో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా E రేసింగ్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పొరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ, దాని అనుబంధ రంగాలతో పాటు ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు.





# సెట్విన్ చైర్మన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభం

- పిచేర్యాగడి తాండకు మరో 10 ఇండ్లు మంజూరు చేస్తాం
- రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

జహీరాబాద్- విశాల భారతి:

జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహిర్ మండలంలో పిచేర్యాగడి గ్రామంలో శనివారం నాడు రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి,జిల్లా జడ్పీ సిఈఓతో కలసి మంజురైనా ఇందిరమ్మ ఇండ్ల పనులకు ముగ్గు వేసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ..పిచేర్యాగడి గ్రామంలో మంజురైనా 50 ఇండ్లు,అదేవిదంగా మండలంలో అన్ని గ్రామాల్లో మంజురైనా ఇండ్ల పనులను ఈరోజు నుండి ప్రారంభించాలని అధికారులకు కాంగ్రెస్ నాయకులు ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పిచేర్యాగడి గ్రామానికి మరో 50 ఇండ్లు గ్రౌండింగ్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోహిర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్,సెట్విన్ చైర్మన్ కు శాలువాతో ఘనంగా సత్కరించారు.అదేవిదంగా నూతన గ్రామ పంచాయతీ అయినా పిచేర్యాగడి తాండపై ప్రత్యేక చోరువ చూపాలని ఆయనకు కోరగా..వినోద్ విజ్ఞప్తి మేరకు పిచేర్యాగడి తాండ గ్రామ పంచాయతీకి మరో 10 ఇండ్లు వెంటనే మంజురు చేయాలనీ అధికారులకు ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్,ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పి.రామలింగా రెడ్డి రెడ్డి,పిచేర్యాగడి మాజీ సర్పంచ్ విరా రెడ్డి,వివిధ గ్రామల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



| ప్రాంతం | సొంతింటికి ఆసక్తి | ప్రస్తుతం కలిగి ఉన్నవారు |
|---|---|---|
| అహ్మదాబాద్ | 83% | 46% |
| బెంగళూరు | 73% | 37% |
| చెన్నయ్ | 86% | 54% |
| హైదరాబాద్ | 81% | 49% |
| కోల్‌కతా | 80% | 49% |
| ముంబై | 85% | 48% |
| ఎన్‌సీఆర్ | 74% | 37% |
| పుణే | 82% | 46% |

# స్థిరాస్తి పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్

## నగరానికి కొనుగోలుదారుల ప్రాధాన్యత

## ముత్యాల నగరంలో స్థిరనివాసానికి 81శాతం మంది ఆసక్తి

## నైట్ ఫ్రాంక్ ఇండియా అధ్యయనంలో వెల్లడి

**రియల్ రంగానికి హైదరాబాద్ దిక్సూచిలా మారుతోంది. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, అంతకు మించిన నైపుణ్యత కలిగిన మానవ వనరులు. పెట్టుబడికి భరోసానిచ్చి, మెరుగైన పారిశ్రామిక అవకాశాలు, భౌగోళికంగా దృఢమైన వాతావరణ పరిస్థితులను కలిగి వేల కోట్లను ఆకర్షించే వ్యాపార వేదికగా మారింది. ఇదేదో నిన్న, మొన్న చేసిన అభివృద్ధి వలన వచ్చిందనుకుంటే పొరపాటే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత హైదరాబాద్ ప్రాంతాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో స్వరాష్ట్ర అభివృద్ధికి అమలు చేసిన విధానాలే బలమైన పునాదిగా మారాయి. అదే గడిచిన ఏడాదిన్నర కాలంగా నగరంలో మార్కెట్ ప్రతికూలంగా ఉన్న... కొనుగోలుదారుల విశ్వసనీయతను మాత్రం కోల్పోవడం లేదు. అందుకే దేశంలోని అన్ని ప్రాంతాల వారికి ఇన్వెస్ట్ మెంట్ డెస్టినేషన్‌గా ముత్యాల నగరం నిలుస్తోంది. ముఖ్యంగా గృహ సముదాయల విషయంలో హైదరాబాద్ కొనుగోలుదారులకు ప్రాధాన్యతగా మారిందని మరోసారి తేలింది. తాజాగా గృహ యజమానులను ఆకట్టుకోవడంలో హైదరాబాద్ ఆదరణను స్పష్టం చేస్తూ ప్రముఖ రియల్ ఎస్టేట్ అధ్యయన సంస్థ అయినా నైట్ ఫ్రాంక్ ఇండియా విడుదల చేసిన నివేదికలో వెల్లడైంది.**

**విశాలభారతి, హైదరాబాద్ :**

"బియాండ్ బ్రిక్స్: ది పల్స్ ఆఫ్ హోమ్ బైయింగ్" పేరిట నైట్ ఫ్రాంక్ ఇండియా చేసిన అధ్యయనంలో రియల్ ఎస్టేట్ రంగానికి హైదరాబాద్ అత్యంత అనువైన ప్రాంతమైని తేలిపోయింది. వేల కోట్లు పెట్టుబడులు, లక్షల కొద్ది ప్లాట్లు, విస్తృతమైన గృహ లావాదేవీలతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి ప్రధాన కేంద్రంగా మారింది. ఇప్పటికే ముంబై తర్వాత అత్యధిక హైరైజ్ భవనాలు కలిగిన నగరాల జాబితాలో రెండో స్థానాన్ని దక్కించుకోగా... తాజా అధ్యయనంతో అత్యధిక మంది కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్న నగరంగా హైదరాబాదేనని స్పష్టమైంది. సొంతింటి కలలను సాకారం చేసుకునేందుకు మొగ్గుచూపుతున్న నగరంగా ఇక్కడ పెరుగుతున్న జనాభా, అందుబాటులోకి వస్తున్న ప్రాజెక్టులు, అనువైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలే సూచికలు నిపుణులుగా చెబుతున్నారు.

**ప్రధాన నగరాలకు పోటీగా...**

దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో 1,629 మందితో చేసిన సర్వే ప్రకారం 81% మంది హైదరాబాద్‌కు మొగ్గుచూపారు. ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు తొలి ప్రాధాన్యత ఇచ్చినట్లుగా ఈ అధ్యయనం వెల్లడించింది. దేశంలోని అత్యంత ఆశాజనకమైన నివాస మార్కెట్లలో ఒకటిగా నగరం యొక్క స్థానం ఈ సర్వేతో బలోపేతమైంది. ఇక 81శాతం మందిలో 49% మందికి హైదరాబాద్ నగరంలో ఇప్పటికే కలిగి ఉండగా... మరో 32% మంది కొనుగోలు చేయడానికి ప్రణాళికతో సిద్ధంగా ఉన్నారని తేలింది. ఇదీ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ఉన్న డిమాండ్ స్పష్టం చేస్తుండగా... రియల్ ఎస్టేట్ రంగానికి ఇదొక సానుకూలమైన అంశంగా, దేశంలోనే హైదరాబాద్ నగరాన్ని మరోసారి అగ్రస్థానంలో నిలిపేందుకు దోహదపడుతుంది.

**కొనుగోలుదారులకు నమ్మకం...**

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న అధిక సంపాదన కలిగిన బడా పారిశ్రామిక, ఉద్యోగ, వ్యాపార వేత్తలు దేశవ్యాప్తంగా నగర డిమాండ్‌ను పెంచుతున్నారు. దీంతోనే హైదరాబాద్ నగరానికి ఆదరణ వస్తుందని తేలింది. నగరంలోని విద్యావంతులైన, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న జనాభా, ముఖ్యంగా ఐటీ, బయోటెక్‌లోని నిపుణుల నమ్మకాన్ని పొందడంతో సిటీని దీర్ఘకాలిక పెట్టుబడి కోసం రియల్ ఎస్టేట్‌ను ఎంపిక చేసుకుని ఆర్థిక వృద్ధిని సాధిస్తున్నారు. దీంతోనే ఎక్కువ మంది పెట్టుబడిదారులు హైదరాబాద్ రావడానికి మొగ్గుచూపడానికి ప్రధాన కారణం అని చెబుతున్నారు. నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజల్ మాట్లాడుతూ... "హైదరాబాద్ నివాస రంగం విస్తృత జాతీయ భావాన్ని ప్రతిబింబిస్తుంది. ఇక్కడ ఇంటి యాజమాన్యం ఇకపై కేవలం ఒక ఆకాంక్ష కాదు, ఆర్థిక వృద్ధికి మూలస్తంభం. నగరంలోని మౌలిక సదుపాయాల వృద్ధి, వ్యాపార అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ, ముంబై, ఢిల్లీ వంటి మెట్రోలతో పోలిస్తే ఎక్కువ సామర్థ్యాన్ని కలిగి ఉండటంతోనే గృహ కొనుగోలుదారులకు ఇష్టమైన గమ్యస్థానంగా మార్చాయి." అన్నారు.

### ముఖ్యమైన అంశాలివే :

- 81% ఇంటిని సొంతం చేసుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు
- 49% ప్రస్తుతం ఆస్తిని కలిగి ఉన్నారు
- 32% కొనుగోలు చేయడానికి ప్రణాళిక వేస్తున్నారు
- బలమైన ఉద్యోగ, వృత్తిపరమైన డిమాండ్
- మౌలిక సదుపాయాలు, స్థోమతకు ఇంధనం మారాయి
- కొనుగోలుదారులు, పెట్టుబడిదారుల మధ్య సమతుల్యత

**ప్రాధాన్యతలివే...**

మెరుగైన మౌలిక సదుపాయాలు, ప్రణాళికబద్ధమైన నగరాభివృద్ధి , పెరుగుతున్న మెట్రో విస్తరణ, రియల్ ధరల పెరుగుదల వంటి అంశాలతోపాటు, హెల్త్‌కేర్ యాక్సెస్ (58%), షాపింగ్‌కు సామీప్యత (53%), ప్రజా రవాణా వ్యవస్థ (40%) వంటి వాటికి జనాలు అధిక ప్రాధాన్యతనివ్వగా... ఇవే నగరాన్ని రియల్ ఎస్టేట్ పెట్టుబడులను ఆకట్టుకునే ప్రధాన అంశాలుగా మారాయి. నగరంలో కొనుగోలుదారులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుండగా.. హైదరాబాద్ నగర వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న టౌన్‌షిప్, గేటెడ్ కమ్యూనిటీలు సరిపోయేలా ఉన్నాయి. నగరంలో మొదటిసారి కొనుగోలుదారుల పెట్టుబడిదారులకు సమతుల్యతను కూడా సమర్థిస్తుంది. చాలామంది నివాసితులు తమ జీవనశైలిని అప్‌గ్రేడ్ చేసుకోవడానికి ఇళ్లను కొనుగోలు చేస్తున్నప్పటికీ, గణనీయమైన వాటా ఆస్తిని దీర్ఘకాలిక పెట్టుబడిగా చూస్తున్నారు. ఇది హైదరాబాద్ యొక్క స్థిరమైన ఆర్థిక, రియల్ ఎస్టేట్ వృద్ధిని ప్రతిబింబిస్తుంది.



### పెరుగుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్

తగ్గిన వడ్డీ రేట్లు కొనుగోలుదారులకు అనుకూలంగా మారాయి. దీంతోనే రెసిడెన్షియల్ సెగ్మెంట్ మరింత బలోపేతం అవుతుందని నివేదిక సూచిస్తుంది. హైదరాబాద్ యొక్క స్థిరమైన ధర, అధిక జీవన నాణ్యత, వృద్ధి చెందుతున్న ఉద్యోగ మార్కెట్‌తో కలిపి ఈ ప్రయోజనాలు నగరం రియల్ ఎస్టేట్ హాట్‌స్పాట్‌గా ఖ్యాతిని పెంచుకోవడానికి దోహదపడుతున్నాయి. గృహ కొనుగోలుదారుల సంఖ్య పెరుగుతుండటం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలతో దేశీయ రియాలిటీలో హైదరాబాద్ విజయోత్సాహంతో దూసుకుపోతూ అవకాశాలు, ఇంటి యాజమాన్య గర్వం ఉన్న నగరంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూనే ఉంది.

**భయాలు తొలగిస్తే రియల్ పరుగులు...**

గడిచిన ఏడాదిన్నర కాలంగా హైదరాబాద్ నగరంలో నెలకొని ఉన్న భయాందోళనలు, కొనుగోలుదారుల విశ్వసనీయతను సందిగ్ధంలో పడేశాయి. ముఖ్యంగా తొలినాళ్లలో హైడ్రా తీసుకున్న అనాలోచిత, తొందరపాటు నిర్ణయాలు మార్కెట్‌లో అపనమ్మకాన్ని సృష్టించింది. లోన్లు తీసుకుని కొనుగోలు చేసిన దానికే గుర్తింపు లేదని, అనధికారిక నిర్మాణంగా ప్రకటించి అడ్డగోలుగా కూల్చివేయడం కొనుగోలుదారులను భయపెట్టింది. దీంతోనే ప్రభుత్వం కూడా అధికారంలోకి రావడంతోనే తీసుకున్న కొన్ని తొందరపాటు నిర్ణయాలు మార్కెట్‌ను సందిగ్ధంలో పడేశాయి. ఇప్పుడిప్పుడే ఆ షాక్ నుంచి కోలుకోగా, మార్కెట్ ఒకసారి స్థిరపడితే... రియల్ పరుగులు పెడుతుందనే ఆశాభావంతో నిపుణులు ఉన్నారు.

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
01.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## భారత్ బంద్‌కు మావోయిస్టుల పిలుపు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
మావోయిస్టులు జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు. 27 మంది మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌కు )ల నిరసనగా ఈ బంద్ చేపట్టనున్నట్లు తెలిపారు. జూన్ 11వ తేదీ నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు అమరుల స్మారక సభలు నిర్వహిస్తున్నట్లు మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రకటించింది. 2024 నుంచి ఇప్పటి వరకు 540 మంది మావోయిస్టులు మృతి చెందారని వెల్లడించింది. శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ఎందుకు ఆపడం లేదని మావోయిస్టులు ప్రశ్నించారు. 2 నెలలుగా తాము సంయమనం పాటించామని చెప్పకొచ్చారు. కేంద్ర, రాష్ట్రాల ఫాసిస్ట్ వైఖరికి నిరసనగా బంద్ పాటిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు మావోయిస్టు కేంద్రకమిటీ అధికార ప్రతినిధి అభయ్ ఈ లేఖను విడుదల చేశారు.కాగా, ఈనెల (మే) 21వ తేదీన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో 28 మంది చనిపోయారు. వారిలో మావోయిస్టు కీలక నేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా ఉన్నారు. ఆయన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందడంతో మావోయిస్టుల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. పక్కా సమాచారంతోనే మాఢ్ ప్రాంతాన్ని పోలీసుల భద్రతా బలగాలు చుట్టుముట్టాయని మావోలు భావిస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌కు నిరసనగానే మావోయిస్టు కేంద్ర కమిటీ భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది.



## ధ్యానాంజనేయ ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

- **టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్**

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**
పురాతన చరిత్ర కలిగిన కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ అభివృద్ధికి ధర్మకర్తలు ప్రత్యేక కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నూతన ధర్మకర్తలకు సూచించారు. శనివారం నాడు కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ ఆలయంలో నూతనంగా నియమితులైన ఆలయ ధర్మకర్తల ప్రమాణ స్వీకారానికి మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ... ఆలయ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత ధర్మకర్తలపై ఉందని అన్నారు. రోజురోజుకు వేలాది మంది భక్తుల రాకతో ఆలయం కిటకిటలాడుతుందని, అలాంటి ఆలయానికి ధర్మకర్తలుగా భక్తులకు ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఆలయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందించడంతోపాటు, మంత్రి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లక్షలాది మంది భక్తులు వచ్చే ధ్యానాంజనేయ ఆలయానికి ధర్మకర్తలుగా నియమకం కావడం అర్హనీయమని ప్రతి ఒక్కరిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఈదుల కంటి సత్యనారాయణ రెడ్డి, పూల నాగరాజు ,నారాయణ దుర్గా రెడ్డి, దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, జనంపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, కుకునూరి గోపాల్ రెడ్డి, అనుముల రవీందర్ రెడ్డి,కంచర్ల కవిత, ఓరుగంటి నరేష్, కొండ్ర సంతోష్ కుమార్, బండి గారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.ఈకార్యక్రమంలో రోడ్డు రవాణా సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, గట్టి అన్నారు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మెగావత్ గణేష్ నాయక్ జైపాల్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, రామారావు, కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ , శివ చరణ్ రెడ్డి,చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి మాజీ డైరెక్టర్ దేరంగుల కృష్ణ,గణేష్ రెడ్డి గోపాల్ ముదిరాజ్ రామ కృష్ణారెడ్డి, భగవత్ జి, తిలక్ రాజ్, రాజా తదితరులు పాల్గొన్నారు.






## మిస్ తెలుగు యూఎస్ఏ పోటీలో మెరిసిన గీతం పూర్వ విద్యార్థిని

- **మిస్ తెలుగు యూఎస్ఏ రన్నరప్ కిరీటం, పీపుల్స్ ఛాయిస్ అవార్డులు కైవసం**

**పటాన్ చెరు,విశాలభారతి**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని చూర్ణికా ప్రియ కొత్తపల్లి మిస్ తెలుగు యూఎస్ఏ 2025 పోటీలో రెండు ప్రతిష్టాత్మక టైటిళ్లను సాధించినట్టు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరంలో జన్మించిన చూర్ణిక, ప్రస్తుతం అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడా విశ్వవిద్యాలయంలో ఎంఎస్ చదువుతున్నారని, గీతంలో బీటెక్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ 2024) పట్టభద్రురాలని తెలిపారు. మిస్ తెలుగు యూఎస్ఏ 2025 పోటీలో ఆమె మొదటి రన్నరప్ కిరీటాన్ని గెలుచుకోవడమే గాక, దాదాపు 7,200 పైగా ప్రజా ఓట్లను సంపాదించి, సమీప పోటీదారు కంటే 1,300 మెజారిటీతో గౌరవనీయమైన పీపుల్స్ ఛాయిస్ అవార్డును కూడా అందుకున్నట్టు తెలియజేశారు. ఈ పోటీలలో తనకు మద్దతు ఇచ్చిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా చూర్ణిక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ విజయం తనొక్కరిదే కాదని, ఇది తనను నమ్మిన, తనకు ఓటు వేసిన, ప్రతి అడుగులో తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ చెందుతుందన్నారు. వారి మద్దతు పెద్ద కలలు కనడానికి బలాన్నిచ్చిందని అభిప్రాయపడ్డారు. సాంకేతిక విద్యతో పాటు 14 ఏళ్లగా భరత నాట్య కళాకారిణిగా ఆమె శాస్త్రీయంగా శిక్షణ పొందుతోందని, ఈ కళాత్మక ప్రయాణం ఆమెకు క్రమశిక్షణ, సృజనాత్మకత, స్థితిస్థాపకతను ఇచ్చిందన్నారు. బలమైన విద్యా పునాది, కళల పట్ల లోతైన నిబద్ధత, అంతర్జాతీయ వేదికలపై పెరుగుతున్న గుర్తింపుతో, చూర్ణిక, గీతం యొక్క స్ఫూర్తిని ఉదాహరణగా చూపిస్తోందని తెలిపారు. శ్రేష్ఠత, ఆశయం, సమాజ సేవ, శాశ్వత ప్రభావాన్ని చూపాలనే సంకల్పంతో, ఆమె కొత్త మార్గాలను అన్వేషిస్తూ, ప్రపంచ సంబంధాలను నిర్మిస్తూ, స్ఫూర్తిని కొనసాగిస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 29 సంవత్సరాల యువతి అదృశ్యం

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**



హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 29 సంవత్సరాల యువతీ అదృశ్యమైనట్లు ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు.వివరాల్లోకి వెళితే కోహెడ గ్రామం అబ్దుల్లాపూర్మెట్ మండలం రంగారెడ్డి జిల్లాకు చెందిన పటేల్ గూడెం శివాని 29 సంవత్సరాలు కలిగిన యువతి 30న తెల్లవారుజాము దాదాపు ఐదు గంటల సమయంలో తన తల్లి శాంతమ్మ స్వీపర్ పని నిమిత్తం బయటకు వెళ్తుండగా తను ఇంట్లోనే ఉన్నట్లు తన తల్లి పటేల్ గూడెం శాంతమ్మ ఇంట్లో నుండి వెళ్లిన తర్వాత శివాని ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లిపోవడం జరిగింది. పటేల్ గూడెం శాంతమ్మ పని ముగించుకొని తిరిగి ఉదయం 8:30 నిమిషాలకు ఇంటికి వచ్చి చూస్తే తన కూతురు శివాని ఇంట్లో కనిపించకపోవడంతో తనకు తెలిసిన వారి వద్ద తన గురించి చుట్టుపక్కల వెతికిన ఇటువంటి ఆచూకీ లభించకపోవడంతో శివాని తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునే దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## బోడుప్పల్ లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై అవగాహన సదస్సు

**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు సంయుక్తముగా తేది :2 జూన్ నుండి 10 సెప్టెంబర్ 2025 వరకు 100 రోజుల కార్యక్రమము కొరకు ప్రణాళిక ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఇట్టి ప్రణాళిక పై అవగాహన మరియు ఉద్దేశం నిమిత్తం మునిసిపల్ కమీషనర్ ఎ. శైలజా అవగాహన సదస్సు ఆర్ కన్వెన్షన్ హాల్ యందు నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతు చెత్త నిర్వహణ, త్రాగు నీరు సమస్య, ఆస్తి పన్ను సమస్యలు, డ్రైనేజ్ సమస్యలు,వన మహోత్సవము, వీధి దీపాలు,దోమల నివారణ మరియు తదితర సమస్యలపై అన్ని డిపార్ట్మెంట్ మరియు విభాగముల సమన్వయముతో 100 రోజుల ప్రణాళిక లో చేపట్టడం జరుగుతుంది అని దీనికి గాను సమస్యల పై అంశాల వారిగా కాలనీ వారిగా నివేదించినచో సత్వరమే పరిష్కరిస్తామని తెలియచేసారు. ఇట్టి విషయములో అందరు సహకరించి 100 రోజుల ప్రణాళిక ను విజయవంతం చేయాలనీ కోరారు. ఇట్టి కార్యక్రమములో కమీషనర్ శైలజా, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ శ్యామసుందర్ రావు , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవులు , అసిస్టెంట్ ఇంజనీర్ రాకేష్, రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ రెడ్డి, సంగీత , సానిటరీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి , అకౌంట్స్ ఆఫీసర్ లక్ష్మి , మెప్మా అధికారి భార్గవి, 28 వార్డుల వార్డ్ ఆఫీసర్స్, వార్డ్ సూపర్వైసర్స్,సుమారు 100 కాలనీ సంఘాల అధ్యక్షులు, స్వయం సహాయక సభ్యులు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## తెలంగాణ రజతోత్సవ వేడుకలకు తరలి వెళ్లిన కూకట్ పల్లి జర్నలిస్టులు

**కూకట్ పల్లి, విశాలభారతి:**
తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని జలవిహార్ లో నిర్వహించిన కార్యక్రమానికి కూకట్ పల్లి జోన్ నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ ల ఆధ్వర్యంలో కూకట్ పల్లి చిత్తరమ్మ ఆలయం నుంచి బస్సులో జలవిహార్ కుచేరుకున్నారు. ''తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు ''నినాదంతో గత 25 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర సాధన ఆకాంక్షను నెరవేర్చడానికి సబ్బండ వర్గాలను, సకల జనులను, రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను ఏకతాటి పైకి తీసుకొచ్చిన ఘనత తెలంగాణ జర్నలిస్ట్ ఫోరంకే దక్కుతుందని కష్ట ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ , ఆర్కె దయాసాగర్ పేర్కొన్నారు. అక్షరాలను ఆయుదంగా మలిచి నాటి నుంచి తెలంగాణ కోసం పరితపించిన తెలంగాణ కలం యోధుడు అల్లం నారాయణ నేతృత్వంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ మనుగడ సాగించినంత కాలం తెలంగాణ మలిదశ ఉద్యమానికి తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం చేసిన తెలంగాణ అక్షర కలం కవాతు,అక్షర పోరు సువర్ణ అక్షరాలతో లిఖించబడి ఉంటుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులపై ఒత్తిడి పెంచి పరిష్కరించేందుకు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నాటి ఉద్యమ తరహాలో పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదా మహేష్, భాస్కర్ చారి, కైలాష్, తెల్ల హరికృష్ణ, మహేందర్ నాయక్, రహిమాన్, హరి కుమార్, బలరాం, రాజు యాదవ్, షబ్బీర్, నరేష్ సిటీ టైమ్స్, నాగమణి, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్, నాగరాజు, ఆర్కే పటేల్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.




## క్యాబినెట్ విస్తరణలో మాలలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి

- **మాల స్టూడెంట్ జేఏసీ రాహుల్ రావు**

**విశాలభారతి, ఓయూ:**
రానున్న రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో మలాలకు రెండు మంత్రి పోస్టులు ఇవ్వాలని మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాస్ రాహుల్ కోరారు. ఆదివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట మాల స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో రాబోవు కేబినెట్ విస్తరణలో మాలలకు ప్రాధాన్యం కల్పించి రెండు మంత్రి పదవులు ఇవ్వాలని,మాదిగ సామాజిక వర్గానికి చెందిన దామోదర రాజనరసింహను మాదిగ కాదని చెపుతూ తనకు మెరిట్ బేస్ లో మంత్రి పదవి వచ్చిందని అంటూ, బట్టి విక్రమార్కుని చూపెడుతూ మాల సామాజిక వర్గంలో మంత్రి పదవులు ఎక్కువ ఉన్నాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భట్టి విక్రమార్క కూడా మెరిట్ ద్వారానే మంత్రి పదవి లభించిందని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మంత్రి పదవులకు ఏమైనా ఎంట్రన్స్ టెస్ట్ పెట్టాడా తెలియడం లేదని, తెలంగాణ మంత్రి వర్గ విస్తరణలో మాలలకు రెండు మంత్ర పదవులు, అదేవిధంగా వివేక్ వెంకటస్వామికి,హోంశాఖ కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలలో ఇప్పటివరకు ఎటువంటి అడ్మిషన్ల ప్రక్రియ మొదలు పెట్టలేదని, మిగతా బీసీ మరియు ఎస్టీ గురుకులాల్లో అడ్మిషన్ల ప్రక్రియను దోస్త్ ద్వారా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే అంటే రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మూసివేయడానికి కుట్ర పన్నుతున్నట్లు ఆరోపించారు. త్వరితగతిన దోస్త్ ద్వారా గాని ఇతర ఏదైనా నోటిఫికేషన్ ద్వారా గాని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 27 సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ త్వరితగతిన ప్రారంభించాలని లేదంటే పదివేల మంది మహిళ విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాల స్టూడెంట్ జేఏసీ ప్రతినిధులు రాకేష్ ,రాహుల్ మదునూరే ,అంజిబాబు, రమేష్, దిలీప్ ,రవి పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
01.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
vishalabharathi Telugu Daily

# GENERAL NEWS

## మినీ గురుకులం బాలికల విద్యాలయంలో సీట్ల భర్తీకి దరఖాస్తులు




**పినపాక, విశాలభారతి:**

తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం బాలికల విద్యాలయం ఐలాపురం పినపాక మండలం భద్రాద్రికత్తగుండెం జిల్లాలో 202526 సంవత్సరమునకు గాను 1వ తరగతిలో ప్రవేశాలకు మరియు 2వ తరగతి మరియు 5వ తరగతిలో మిగిలిన బ్యాక్లాగ్ సీట్ల ప్రవేశమునకు అర్హత కలిగిన స్థానిక గిరిజన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు హెచ్.ఎం. శకుంతల తెలియజేశారు. పినపాక మండలం స్థానికత కలిగిన విద్యార్థులకు మొదటి ప్రాదాన్యత ఇవ్వబడునని స్థానిక విద్యార్థులు లేనిఎడల సమీప మండలాల విద్యార్థుల ప్రవేశమునకు రెండోవ ప్రాదాన్యత ఇవ్వబడుతుందని కావున అర్హత కలిగిన విద్యార్థులు వారియొక్క దరఖాస్తులు మినీ గురుకులం పినపాక నందు 2952025 నుండి 0662025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. దరఖాస్తు చేయడానికి అభ్యర్తి రెండు పాప్ ఫోటోలు, అభ్యర్థి సంతకం, ఆధార్ కార్డ్, పుట్టిన తేది, మొబైల్ నంబర్ పొందపరచగలరు. దీనికి సంబంధించిన ఎంపిక ప్రక్రియ లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయుట జరుగుతుందని ఇట్టి పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం సీబీ ఎస్ ఈ సిలబస్ లో విద్యాబేధన ఉంటుందని తెలిపారు.

## వన్యప్రాణు ల మాంసం వండితే కఠిన చర్యలు

**ఆర్మూర్,విశాలభారతి:**

దాబా హోటల్ లలో వన్యప్రాణుల మాంసాన్ని వండితే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ రేంజ్ అధికారి సుధాకర్ తెలిపారు. శనివారం నందిపేట్ డొంకేశ్వర్ మండలాల పరిధిలోగల దాబా హోటల్ లలో నందిపేట్ ఎస్సై చిరంజీవి సహాయంతో ఆకస్మిక దాడులను నిర్వహించారు. కుందేలు నెమలి దుప్పలు వంటి వన్యప్రాణులకు హాని కలిగించరాదని అన్నారు. హోటల్లో నిల్వ ఉన్న మాంసాన్ని పరీక్షించి, యజమానులకు వన్యప్రాణుల చట్టంపై అవగాహన కల్పించారువన్య ప్రాణుల మాంసాన్ని వండితే వారిపై 1972 వైల్డ్ లైఫ్ యాక్ట్ ప్రకారం నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి హోటల్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి,డిప్యూటీ అధికారి సుధాకర్,రణధీర్, అశోక్ ,గణేష్,ఉత్తమ్ లు పాల్గొన్నారు.




## పొగాకు వాడకాన్ని నిషేధిద్దాం

- మణుగూరు జడ్జ్ కె సూరి రెడ్డి

**మణుగూరు, విశాలభారతి :**

ప్రపంచ నో టొబాకో దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరం పొగాకు వాడకాన్ని నిషేధిద్దామని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంపాటి సూరి రెడ్డి అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని డీవీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వరల్డ్ నో టుబాకో దినోత్సవ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పొగాకు వాడకాన్ని వదిలేస్తేనే ప్రాణాలను కాపాడుకుంటామని పేర్కొన్నారు. సిగరెట్ బీడీ చుట్ట కైని అనే వివిధ రూపాల్లో పొగాకును వినియోగిస్తూ ఎందరో మృత్యువాతకు గురవుతున్నారు అన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ బారిన పడి మృతి చెందే వారి సంఖ్య రోజుకు పెరుగుతుండడం ఆందోళనకరమైన విషయం అన్నారు. ధూమపానం వలన అది రాగే వ్యక్తితో పాటు పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యాలను కూడా పాడు చేస్తుందన్నారు. అలాగే ఖైని, గుట్కా తిని ఎక్కడ పడితే అక్కడ ఉమ్మి వేయడం వలన బ్యాక్టీరియా చేరి పరిసర ప్రాంతాలను అపరిశుభ్రం చేయడమే కాక పలు రోగాలను తెచ్చిపెడుతోందన్నారు. వీటితోపాటు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులతో పాటు పలురు బానిసలు అవుతున్నారని వీటిని గమనించిన ప్రతి ఒక్కరు వెంటనే 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం విద్యార్థులు, ఆటో, ట్రాక్టర్ డ్రైవర్ల చే పొగాకు వినియోగాన్ని నిషేధిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాస్ రెడ్డి కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, న్యాయవాదులు కె విజయ్, పోషం భాస్కరరావు, ప్రభు, కోర్టు కానిస్టేబుల్ బుచ్చిబాబు, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి సోమన్న జీ..జర దేకియే

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- ఎంఐజి కాలనీ-తెల్లాపూర్ రైల్వే అండర్ బ్రిడ్జిని పునరుద్ధరించాలి
- అదనపు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలి
- కొల్లూర్-వెలిమెల రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలి
- కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నకు వినతి

**పటాన్ చెరు,విశాలభారతి**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని రైల్వే బ్రిడ్జిల పనుల వేగవంతం, పునరుద్ధరణకు, అదనపు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న కు విజ్ఞప్తి చేశారు. కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న మెదక్ పార్లమెంట్ పర్యటనలో భాగంగా పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గంలోని ఈదులనాగులాపల్లి రైల్వే స్టేషన్‌ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీ రఘునందన్ రావు ఘన స్వాగతం పలికారు, మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని ముఖ్యమైన రైల్వే అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రాలను అందజేశారు. రైల్వే అండర్‌ఓవర్ బ్రిడ్జిల సమస్యలు, అవసరాలను ఎంపీ కేంద్రమంత్రికి అందజేసిన వినతి పత్రాలలో వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చిన ప్రధాన అంశాలు..

1. ఎంఐజి కాలనీ మరియు తెల్లాపూర్ సాయిబాబా ఆలయం మధ్య ఉన్న ప్రస్తుత రైల్వే అండర్ బ్రిడ్జ్ (ఆర్.యూ.బీ) పూడికతో నిండిపోయి, అనేక సమస్యలకు దారి తీస్తోందని, దీనిని తక్షణంగా పరిశీలించి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని కోరారు.
2. ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని దీన్ని దృష్టిలో ఉంచుకొని, అదనపు ఆర్.యూ.బీ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇది రహదారి రాకపోకల రద్దీని తగ్గించగలదని వివరించారు.
3. ప్రస్తుతం హైదరాబాద్ తూర్పు భాగంలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ ద్వారా ప్రజలకు చక్కటి సేవలు అందుతున్నప్పటికీ, పశ్చిమ భాగం, ముఖ్యంగా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్ మున్సిపాలిటీలో ఇటువంటి సదుపాయాలు లేవని తెలిపారు. ఈ లోపాన్ని పూరించేందుకు 508 ఎకరాల భూమిని ఈదులనాగులాపల్లి గ్రామంలో రైల్వే టెర్మినల్ కోసం ఇప్పటికే కేటాయించినట్టు మంత్రిని గుర్తు చేశారు.
4. కొల్లూరు-వెలిమెల మధ్య నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ( ఆర్.ఓ.బీ) పనులు గత కొంతకాలంగా నిలకడ లేకుండా సాగుతున్నాయని, దీంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రిని కోరారు. ఎంపీ రఘునందన్ రావు కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న ను కలిసిన కార్యక్రమంలో బీజేపీ తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షుడు రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## పొగాకు రహిత సమాజం నిర్మించాలి

**తొర్రూరు, విశాలభారతి:**

పొగాకు ఉత్పత్తులు వాడటం వల్ల అనేక దుష్పరిణామాలు కలిగి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్

**సుగుణాకర్ రాజు మాట్లాడుతూ..**

పొగాకును ఏ రూపంలో తీసుకున్నా శరీర అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మెదడులో రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడుతుందని, గొంతుక్యాన్సర్, గుండెపోటు కూడా వచ్చే ప్రమాదం ఉందన్నారు. సిగరెట్, గుట్కా, పాన్ మసాలతో ప్రపంచ మానవాళికి ప్రమాదం పొంచి ఉందన్నారు. తాగే వారికి మాత్రమే కాకుండా పీల్చేవారికి కూడా ప్రమాదమని ప్రతి ఒక్కరూ పొగాకు ప్రమాదం పై అప్రమత్తంగా వుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రియాంక, మానస, నందన, ఆయుర్వేద వైద్యులు కిరణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రజతోత్సవ వేడుకలకు తరలి వెళ్లిన టిజెఎఫ్ శ్రేణులు

**తొర్రూరు, విశాలభారతి:**

హైదరాబాద్ లోని జలవిహార్ లో శనివారం టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రజతోత్సవ కార్యక్రమానికి తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టిజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు తీగల కృష్ణారెడ్డి, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ కృష్ణ ప్రసాద్ గజ్జల వినోద్ రెడ్డి, నన్నపురాజు నారాయణ రాజులు సంయుక్తంగా మాట్లాడుతూ టిజెఎఫ్ ఆవిర్భావించి నేటికీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ఆధ్వర్యంలో రజతోత్సవ సంబరాలు నిర్వహించడం గర్వకారణమని, ఈ వేడుకలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి అధిక సంఖ్యలో టిజెఎఫ్ సంఘానికి సంబంధించిన జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరు జరుగుతుందని తెలిపారు తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు విరోచిత పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నారని తెలంగాణ సాధించుకున్న సమయంలో కొంతమంది జర్నలిస్టులు తమ ప్రాణాలను సైతం అర్పించారని వారిని గుర్తు చేసుకొనడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బందు శ్రీధర్, సదాశివుడు,ఇమ్మడి రాంబాబు, ఎండి అమీర్,వెల్తూరి పూర్ణ రామచందర్,ధారవత్ రాజేందర్,కుక్కల కృష్ణ,పెందోట కిషన్ రావు,మహంకాళి వెంకటేశ్వర్లు, గట్టు నాగార్జున,మంద యాకమల్లు,మడిపెద్ది కార్తీక్, పొన్నోజు యశ్వంత్, ఎండి ఏజాస్, రెడ్డబోయిన దిలీప్, ఓరుగంటి సైదులు పాల్గొన్నారు.



## బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- అన్నోజి గూడ గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడిగా కాకి గౌతమ్ ఎన్నిక
- ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ పార్టీ కందుకూరు మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

బూత్‌స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలని బీజేపీ పార్టీ కందుకూరు మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి పేర్కొన్నారు. శనివారం కందుకూరు మండలం అన్నోజి గూడ గూడ గ్రామంలో బీజేపీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించి పూర్తిస్థాయి కమిటీనీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్,మండల ఉపాధ్యక్షుడు సురసాని భూమి రెడ్డి హాజరయ్యారు.అన్నోజిగూడ గూడ బూత్ కమిటీ అధ్యక్షుడిగా కాకి గౌతమ్ ముదిరాజ్ ,ప్రధాన కార్యాదర్శి అంకర్ల కృష్ణ , ఉపాధ్యక్షుడు మారమోని రాజేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించిన మండల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి మాట్లాడుతూ బూత్ కమిటీల నిర్మాణం ఉంటేనే పార్టీ పూర్తి స్థాయిలోబలోపేతమవుతుందన్నారు. దేశ అభివృద్ధి మన బాధ్యత అన్నారు. సమిష్టిగా పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబయ్య , రామ్ చందర్, ఢిల్లీ శ్రీనివాస్, పుచ్చల విష్ణు ,కృష్ణ భాను , పుచ్చల విష్ణు, ఢిల్లీ శ్రీను ,మారమోని బావయ్య , ఢిల్లీ భాను , ఢిల్లీ జగదీష్ , ఢిల్లీ రాం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు..



## టియుసిఐ జిల్లా ప్రథమ మహాసభలను విజయవంతం చేయండి

**మద్దూర్,విశాలభారతి:**

టియుసిఐ జిల్లా మహాసభలను జూన్ 15,16 వ తేదీలలో నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రథమ మహాసభలను నిర్వహించడం జరుగుతుంది.ఈ మహాసభలకు గ్రామపంచాయతీ,మిషన్ భగీరథ, ఆటో, రైస్ మిల్లు, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన రైస్ మిల్ వర్కర్స్, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని మద్దూర్ మండలంలోని పర్సాపూర్,పల్లెర్ల, లక్కాయపల్లి, నందిపహాడ్ గ్రామాల్లో కరపత్రాలు విడుదల చేసి ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కె.కాశీనాథ్, కొండా నర్సింహులు, నర్సిములు మరియు గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి**

ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో ఒక కోటి 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన కార్పొరేటర్ పుష్ప నగేష్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిహెచ్ఎంసి డివిజన్లను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ డీజీఎం శివకృష్ణ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
01.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily





# పదవి విరమణ సన్మాన కార్యక్రమం

**చౌటుప్పల్, విశాలభారతి:**

తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల చౌటుప్పల్ ప్రిన్సిపల్ కె.సరోజమ్మ పదవీ విరమణ సందర్భంగా గురుకుల పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ చింతల సాయిలు,పోలోజు మాధవాచారి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 2018 నుండి నేటి వరకు ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించినప్పడి నుండి విద్యార్థుల చదువు కొరకు పాఠశాల అభివృద్ధి కోసం తమ సాయిశక్తుల కృషిచేసి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా విద్యాబోధన చేసి విద్యార్థుల యొక్క ప్రేమానురాగాలు పొందినారు. సరోజమ్మ శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు స్మిత,లలిత,శ్రీలత,స్వాతి,సరిత, గీత, నాగలక్ష్మి,గాలిబ్,మెట్టు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా



**ఆర్మూర్,విశాలభారతి:**

తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో గల ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా లభించిందని ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత మారయ్య గౌడ్ తెలిపారు.202526 విద్యా సంవత్సరం నుంచి కళాశాలకు ప్రత్యేక హోదా ఉంటుందని అన్నారు. స్థిరమైనవిద్యా ప్రదర్శన, అధిక న్యాక్ రేటింగ్, అభివృద్ధిలో ట్రక్ రికార్డ్ ఆధారంగా ఈ గుర్తింపు లభించిందని తెలిపారు. ఇందుకోసం కృషి చేసిన యుజిసి, తెలంగాణ విశ్వవిద్యాలయ అధ్యాపకులకు, కళాశాల యాజమాన్యం అధ్యాపకులకు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపాలిటీ వద్దు.. పంచాయతీనే ముద్దు

**మణుగూరు, విశాలభారతి :**

మున్సిపాలిటీ వద్దు, పంచాయతీనే ముద్దు, మేధావులారా మేలుకోండి అని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి పిలుపునిచ్చారు. శనివారం నాడు ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మాణాత్మక, శాశ్వత ప్రజా ప్రయోజనాల కోసం తీసుకొనే నిర్ణయాలను మాత్రమే ప్రజలు హర్షిస్తారని, తమ తాత్కాలిక రాజకీయ భవిష్యత్ కోసం కొందరు రాజకీయ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం ఆలోచించి వ్యవస్థలను, సంస్థలను నిర్వీర్యం చేసి మణుగూరు మున్సిపాలిటీ ఏర్పాటు చేశారని,అదే ఇక్కడి ప్రజలకు తీరని శాపంగా మారిందని, అలాంటి నాయకులు స్వార్థపు ఆలోచనలతో చేసే పనులతో ప్రజాగ్రహానికి గురి కాబడతారన్నది నేటి పాలకులలు గుర్తెరగాలని ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి అన్నారు. మణుగూరు మున్సిపాలిటీ ఏర్పడి నేటితో 20 సంవత్సరాలు పూర్తయిందని, అయినా పట్టణంలో ని వార్డులలో ప్రగతి అభివృద్ధి జాడ మచ్చుకైన కనిపించడం లేదని,మున్సిపాలిటీ వద్దు పంచాయతీ ముద్దు అంటూ ప్రజలు భావిస్తున్నారని, శనివారం ఆయన మీడియాకు ఓ బహిరంగ ప్రకటన విడుదల చేశారు. 2018లో అనాటి పాలకులు మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం, రాయి గూడెం, కుంకుడు చెట్ల గుంపు, కమలాపురం గ్రామాలను తిరిగి పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కోరుతూ 2025 మార్చి 12న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారని,ఆనాడు మేజర్ పంచాయతీగా ఉన్న మణుగూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేసారు. తిరిగి మున్సిపాలిటీ వద్దు పంచాయతీ కావాలంటూ ఎలా ప్రతిపాదనలు పంపుతారు అంటూ రవి ప్రశ్నించారు.





# నకిలీ విత్తనాల విక్రయాలకు కఠిన చర్యలు

- టాస్క్ ఫోర్స్ బృందం రాజకుమార్, సంతోష్

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండల పరిధిలో నకిలీ విత్తనాల విక్రయాలను అడ్డుకునేందుకు అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఒక ఫెర్టిలైజర్ దుకాణంలో జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులు రాజ్ కుమార్, సంతోష్‌లతో కలిసి మండల వ్యవసాయ అధికారి ఎల్. పద్మ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణంలో లైసెన్సు ఉన్న విత్తనాలు, ఎరువుల నిల్వలతో పాటు, రైతులకు విక్రయించే విధానం, రికార్డుల నిర్వహణ పట్ల సమగ్రంగా పరిశీలించారు. అనంతరం మాట్లాడిన ఎల్. పద్మ , నకిలీ విత్తనాలు విడిగా విత్తనాల విక్రయాలు చేయడం నిషేధమని తెలిపారు. "ప్రతి రైతుకు విక్రయించిన విత్తనాలు, ఎరువుల వివరాలతో కూడిన రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలి," అని ఆమె సూచించారు. రైతులు ఎప్పుడూ అధికార లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ప్రతిసారి బిల్లు/రసీదును తీసుకోవాలని, పంట పూర్తయ్యే వరకు దానిని భద్రంగా ఉంచుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అలాగే, రసీదుపై షాపు యజమాని మరియు రైతు ఇద్దరి సంతకాలు ఉండటం తప్పనిసరి అని స్పష్టం చేశారు. వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని ఆమె సూచించారు.



# మండల కేంద్రంలో మత్తు ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

**విశాలభారతి,భీమదేవరపల్లి:**

ప్రపంచ ధూమపానం వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమదేవరపల్లి గ్రామంలో మత్తు ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వంగర ఎస్.ఐ దివ్య తన సిబ్బందితో కలిసి సమర్థవంతంగా నిర్వహించారు. ఫ్లాష్‌కార్డుల ద్వారా మత్తు పదార్థాల వలన కలిగే హానికర ప్రభావాలను విద్యార్థులకు, గ్రామస్థులకు వివరించారు. ధూమపానం, గుట్కా, ఖైనీ వంటి తంబాకు పదార్థాలు ఆరోగ్యాన్ని ఎలా దెబ్బతీస్తాయన్న విషయాన్ని స్పష్టంగా చర్చించారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొని విజయవంతంగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషించారు.



# ఏఓ పద్మ సమక్షంలో ఎరువుల దుకాణాల తనిఖీ

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోనిమాణిక్యాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండల వ్యవసాయ అధికారి (ఏఓ) పద్మ సమక్షంలో వంగర ఎస్సై దివ్య ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రెండు ఎరువుల దుకాణాలను పరిశీలించారు. లైసెన్స్ లభ్యత, విత్తనాల లాట్ వివరాలు, క్యూఆర్ కోడ్‌లు, విత్తన స్టాక్ రిజిస్టర్, ఎరువుల స్టాక్ రిజిస్టర్, స్టాక్ ప్రదర్శన వంటి ముఖ్య అంశాలను సమగ్రంగా పరిశీలించారు. తనిఖీల్లో ఏవైనా లోపాలు గుర్తించినట్లయితే సంబంధిత అధికారులకు నివేదిక పంపించి తగిన చర్యలు తీసుకునేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ నిరంతరం కృషి చేస్తుందని వారు వివరించారు.




# వన్యప్రాణుల మాంసం వండితే కఠినచర్యలు

- దాబా హోటల్ లలో ఆకస్మిక దాడులు

**ఆర్మూర్,విశాలభారతి:**

దాబా హోటల్ లలో వన్యప్రాణుల మాంసాన్ని వండితే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ రేంజ్ అధికారి సుధాకర్ తెలిపారు. నందిపేట్ డొంకేశ్వర్ మండలాల పరిధిలో గల దాబా హోటల్ లలో నందిపేట్ ఎస్సై చిరంజీవి సహాయంతో ఆకస్మిక దాడులను నిర్వహించారు. కుందేలు నెమలి దుప్పలు వంటి వన్యప్రాణులకు హాని కలిగించరాదని అన్నారు. హోటల్లో నిల్వ ఉన్న మాంసాన్ని పరీక్షించి, యజమానులకు వన్యప్రాణుల చట్టంపై అవగాహన కల్పించారు.వన్య ప్రాణుల మాంసాన్ని వండితే వారిపై 1972 వైల్డ్ లైఫ్ యాక్ట్ ప్రకారం నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి హోటల్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి, డిప్యూటీ అధికారి సుధాకర్, రణధీర్, అశోక్ ,గణేష్, ఉత్తమ్ లు పాల్గొన్నారు.



# డాక్టరేట్ అందుకున్న శివ నరసింహన్ తంత్రి

**సూర్యాపేట,విశాలభారతి:**

తమిళనాడులోని హోసూర్ ప్రాంతంలో శనివారం జరిగిన గౌరవ డాక్టరేట్ ప్రధాన ఉత్సవంలో ఉత్తమ జ్యోతిష్య నిపుణులుగా గౌరవ డాక్టరేట్ అవార్డును ఎస్ ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్ మలయాళం భగవతి పీఠం వ్యవస్థాపకులు శివ నరసింహన్ తంత్రి అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా తల్లిదండ్రుల ఆశీర్వాదం మా ఇంటి ఇలవేలు భగవతి దేవి ఆశీర్వాదం మా కుటుంబ సభ్యులు మా భార్య పిల్లలు సహకారంతో ఈ డాక్టరేట్ అవార్డు అందుకున్నానని చెప్పారు.భగవంతుడు నాకు ఇచ్చిన శక్తి మేరకు జాతకరీత్యా నా దగ్గరికి వచ్చిన ఎంతోమంది భక్తులకు వారి సమస్యలు తీరుస్తూ సేవ చేస్తూ ఉన్నందుకు నాకు ఈ యొక్క గౌరవ డాక్టరేట్ అవార్డు రావడం అదృష్టంగా గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు.ఈ పురస్కారాన్ని పైన తెలిపిన అందరికీ అంకితం చేస్తూ మా ఎస్ ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్ ద్వారా భక్తులకు ఇంకా ఎన్నో సేవలు చేసే శక్తిని భగవంతుడు తనకు ప్రసాదించాలని కోరుకున్నారు. శివ నరసింహన్ తాంత్రికి డాక్టరేట్ రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం

- ఎమ్మార్పీఎస్ నేతల ధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

**విశాలభారతి,భీమదేవరపల్లి:**

పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికేందుకు భీమదేవరపల్లి మండల ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో వరంగల్‌కు తరలివెళ్లారు. ఈనెల 27వ తేదీన భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న మందకృష్ణ మాదిగ శనివారం వరంగల్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న సందర్భంగా, నేతలు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వరంగల్ కాళోజి కళాక్షేత్రంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేసిన ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి గండి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ, "గత 30 సంవత్సరాలుగా షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేసి, యువకుల బలిదానాల మధ్య వెనుకడుగు వేయకుండా ఉద్యమాలు సాగించిన మందకృష్ణ మాదిగ సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రదానం చేయడం గర్వకారణం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి సమ్మక్క సారక్క మాజీ చైర్మన్ మాడుగుల అశోక్ అంబేద్కర్, మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల పోచయ్య, గొర్రె సదానందం, మాడుగుల తిరుపతి, దాట్ల రాజు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అయిలపాక స్వామి, టి.కుమ్మూల నగేష్, మల్లంపల్లి మాజీ ఎంపీటీసీ మక్క రమేష్, సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శి పదవి విరమణ

**సైదాపూర్,విశాలభారతి:**

సైదాపూర్ మండలంలోని జాగిరిపల్లి గ్రామంలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందు తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి వేల్పుల భద్రయ్య గ్రామపంచాయతీ ఎంపీఓ ఖాజా బషీరుద్దీన్, పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు మునిగంటి స్వామి పూలమాలలు, శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మునిగంటి స్వామి మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. భద్రయ్య క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారనిన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం తోటి పంచాయతీ కార్యదర్శులు అధి కారులు, కుటుంబసభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలొ కార్యదర్శులు ఊసపోయిన రాజివ్, ఉదయ్ కుమార్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి అదృశ్యం

**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:**




హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడి అదృశ్యం అన్నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు, ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ పూకత్ నగర్, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీకి చెందిన బూడిద రవితేజ (27) తండ్రి రామస్వామి వృత్తి రీత్యా శ్రీ జయ ల్యాబ్ సూపర్వైజర్ గా పనిచేస్తుంటాడని, 28న రాత్రి 11 గంటలకు పని ముగించుకొని ఇంటికి తిరిగి వచ్చి ఇంటి వద్ద ఉన్న తన స్కూటీ తీసుకుని తన తల్లితో ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్లాడని తిరిగి వస్తాడేమో అని ఇప్పటివరకు చూసిన ఎటువంటి ఫలితం లేకపోవడంతో పలుమార్లు ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ అని వస్తుండడంతో తమకు తెలిసిన బంధుమిత్రులను చుట్టుపక్కల స్నేహితుల దగ్గర వెతికిన ఎటువంటి ఆచూకీ అందకపోవడంతో బూడిద రవితేజ తల్లి బూడిద చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## శ్రీలీలకు ఇన్ని కష్టాలొచ్చాయా ?

రవితేజ హీరోగా వచ్చిన ధమాకా సినిమాతో ఒక్కసారిగా టాలీవుడ్ లో ఓవర్ నైట్ స్టార్ డం తెచ్చుకున్న బ్యూటీ శ్రీలీల. ఆ సినిమా సూపర్ డూపర్ హిట్ అయ్యాక ఆమెకు వరుస పెట్టి అవకాశాలు వచ్చాయి. రష్మిక, పూజా హెగ్డే లాంటి అప్పుడు ఫామ్ లో ఉన్న హీరోయిన్లకు సైతం శ్రీలీల గట్టి ఝలక్ ఇచ్చింది. నక్క తోక తొక్కాననే సంబరపడిపోయే లోపు వరుస ఫ్లాపులు ఆమె ఇమేజ్‌ను కాస్త డ్యామేజ్ చేశాయి. అదే టైంలో ఆమె ఏకంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పక్కన ఉస్తాద్ భగత్ సింగ్, మహేష్ బాబు పక్కన గుంటూరు కారం సినిమాలకు సైన్ చేసింది.ఈ రెండు సినిమాలు టాలీవుడ్ లో తన క్రేజ్‌ను అమాంతం మార్చేస్తాయని అమ్మడు ఎన్నో ఆశలు పెట్టుకుంది గుంటూరు కారం అంచనాలు అందుకోలేదు. ఇక మూడేళ్ల క్రితం సైన్ చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ఇప్పటికీ సెట్స్ మీదకు వెళ్లలేదు. గబ్బర్ సింగ్ తర్వాత హరీష్ శంకర్ - పవన్ కాంబినేషన్లో వస్తున్న ప్రాజెక్టు కావడంతో పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాదు.. టాలీవుడ్ అభిమానులు ఈ సినిమా కోసం ఎదురుగా వెయిట్ చేస్తున్నారు. నాలుగేళ్ల క్రితం మొదలైన ఈ సినిమా పవన్ పొలిటికల్ జర్నీ వల్ల ఆలస్యం అవుతూ వస్తోంది. ఎట్టకేలకు ఇప్పుడు సెట్స్ మీదకు వచ్చి జూన్ నుంచి కొత్త షెడ్యూల్ స్టార్ట్ చేస్తున్నారు. ఈ సినిమా కోసం శ్రీలీల బల్క్ డేట్స్ ఇచ్చింది. ఇటు పవన్ పక్కన అవకాశం వచ్చినందుకు ఆనందపడాలో.. ఈ సినిమా కోసం ఆమె క్రేజీ ప్రాజెక్టులు ఇబ్బందుల్లో పడుతూ ఉండడంతో బాధపడాలో తెలియని పరిస్థితి ఉంది. శ్రీలీల సైఫ్ ఆలీఖాన్ తనయుడు ఇబ్రహీం పక్కన నటించే సినిమా షూటింగ్ చివరి దశకు చేరింది. అయితే కార్తీక్ ఆర్యన్‌తో ఆషీకి 3 సినిమా సెట్స్ మీదకు వెళ్ళింది. ఈ మూవీ ఇప్పటికీ 40 % షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్‌తో కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ వాయిదా పడిందని టాక్. షూటింగ్ వాయిదా పడడంతో ఆ ఎఫెక్ట్ రిలీజ్ డేట్ మీద కూడా పడనుంది. బాలీవుడ్లో రష్మికలాగా పాతుకు పోవాలని ఎప్పటి నుంచో కలలు కంటోన్న శ్రీలీలకు ఇప్పుడు ఉస్తాద్ సడెన్‌గా సెట్స్ మీదకు రావడంతో ఆ ఆశలు నెరవేరాలంటే మరి కొంత కాలం వెయిట్ చేయక తప్పని పరిస్థితి.



## కంచె బ్యూటీ ప్రగ్యా స్టన్నింగ్ లుక్

టాలీవుడ్, బాలీవుడ్ లో కథానాయికగా ఉనికిని చాటుకునేందుకు చాలా కాలంగా ప్రయత్నిస్తోంది ప్రగ్య జైశ్వాల్. నేటితరం (జెన్ జెడ్) కథానాయికల నుంచి పోటీని ఎదుర్కొనేందుకు ఈ భామ నిరంతర సాధన, హార్డ్ వర్క్ ఆసక్తిని కలిగిస్తున్నాయి. జిమ్ లో పర్ఫెక్ట్ గా కసరత్తులు చేస్తూ, యోగా సాధన చేస్తూ పరిశ్రమలో ఫిట్టెస్ట్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా సోషల్ మీడియాల్లో తన ఫాలోవర్స్ కి అలుపన్నదే లేకుండా ఫోటో ట్రీట్ ఇస్తూనే ఉంది. తాజాగా ప్రగ్య షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో గుబులు పెంచుతోంది. ప్రగ్య అందమైన మినీ ఫ్రాక్ లో థై అందాలను ప్రదర్శిస్తూ, రిసార్ట్ పార్టీలో చిల్ చేస్తూ కనిపించింది. బ్లాక్ కలర్ ఫ్రాక్ టాప్ లెస్ అందాలను ఆవిష్కరించడమే గాక, బాటమ్ లో థై సొగసుల్ని ఆవిష్కరిస్తోంది. కొందరు స్నేహితులతో కలిసి ఈ ట్రిప్ ని చాలా ప్రత్యేకంగా మార్చుకుంది ఈ ముంబై బ్యూటీ.ప్రగ్య ధైర్యంగా, అధునాతనంగా, వంద శాతం ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది. ఈ బ్యూటీ పర్సనల్ ఫ్యామిలీ పార్టీలోను స్పెషల్ లుక్ తో కనిపించింది. ప్రస్తుతం అఖండ 2, టైసన్ నాయుడు చిత్రీకరణలో ప్రగ్య బిజీగా ఉంది. ఈ రెండు ప్రాజెక్టులతో తిరిగి టాలీవుడ్ లో బిగ్ కంబ్యాక్ కోసం ప్రయత్నిస్తోంది. ఆట ఇంకా అయిపోలేదు.. ఇప్పుడే మొదలైందని ప్రగ్య నిరూపిస్తుందేమో చూడాలి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.